# ప్రజా ఆశీర్వాదసభ సక్సెస్



నాగర్‌కర్నూల్‌లో ఎండను సైతం లెక్కచేయకుండా సీఎం ప్రసంగం వింటున్న జనం






నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

- మర్రన్నకు మద్దతుగా భారీగా తరలివచ్చిన జనసైన్యం
- కిక్కిసిన సభా ప్రాంగణం
- ఆటామాటలతో ఉతాసహపర్చిన బీసీ నాయకుడు బిత్తిరి సత్తి, సావిత్రి

నాగర్‌కర్నూల్, నవంబర్ 19: నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. నియోజకవర్గంలోని బిజినేపల్లి, తెలకపల్లి, నాగర్‌కర్నూల్, తాడూరు, తిమ్మాజిపేట మండలాలతోపాటు ఇతర మండలాల నుంచి ప్రజలను సభకు తరలించారు. దాదాపు 20వేల మంది జనసైన్యం రావడంతో ఉయ్యాలవాడ సమీపంలోని ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం కిక్కిరిసిపోయిం ది. మండలాలతోపాటు నాగర్‌కర్నూల్ పట్టణంలోని 24వార్డుల నుంచి భారీగా ప్రజానికం సభకు హాజరయ్యారు. సభా ప్రాంగణం ఎక్కువై ప్రజలు పెద్దసంఖ్యలో నిలబడి కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారు. అంతకు ముందు బీసీ నాయకుడు బిత్తిరి సత్తి, సావిత్రీ ఆటామాటలతో ప్రజలను ఉత్సాహపరిచారు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో హెలీక్యాప్టర్‌లో వచ్చిన సీఎం కేసీఆర్ సభా ప్రాంగణం చుట్టూ చక్కర్లు కొడుతుండంతో ప్రజలు, కార్యకర్తలు, తెలంగాణ అభిమానులు కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. మీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, ఐటీ హబ్, యువత ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలను ఏర్పాటు చేయాలని అడిగారని వాటిని ప్రభుత్వం ఏర్పాడ్డాక తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు కేరింతలు కొడుతూ హర్షం వ్యక్తం చేశారు. అరగంటపాటు సాగి న ప్రసంగంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి గురించి వివరించారు.కార్యక్రమంలో ఎంపీ రా ము లు, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్‌యాదవ్,ఎంజేఆర్ ట్రస్టు డైరెక్టర్ మర్రి జమునారాణి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ హన్మంత్‌రా వు,మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్ గౌడ్,వైస్ చైర్మన్ బా బురావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ పద్మావతీబంగారయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్మ య్య,నాయకులునాగం శశిధర్ నరేందర్‌రెడ్డి, ఎంపీపీలు,జెడ్పీటీసీలు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు**

**గులాబీ మయమైన కందనూలు**

బిజినేపల్లి, నవంబర్ 19: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజానీకం తరలివచ్చారు. భారీ కటౌట్లతో సభా ప్రాంగణమంతా గులాబీమయమైంది. నియోజకవర్గంలోని తెలకపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, నాగర్‌కర్నూల్, బిజినపల్లి మండలాల నుంచి వేలాదిగా ప్రజానీకం సీఎం కేసీఆర్ సభకు తరలివచ్చారు. డప్పు వాయిద్యాలు, మేళతాళాలు గులాబీ జెండాలు, తోరణాలుతో వాహనాల్లో భారీ ర్యాలీగా సభా ప్రాంగణాలకు చేరుకున్నారు. సభా ప్రాంగణమంతా ప్రజానీకంతో కిక్కిరిసిపోయింది. ఆటోలు, జీపులు, డీసీఎంలు, కార్లు, ద్విచక్ర వాహనాల్లో ప్రాంగణానికి చేరుకున్నారు. సీఎం కేసీఆర్ 4గంటల సమయంలో కందనూలులో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు చేరుకున్నారు. దారులన్నీ నాగర్‌కర్నూల్ వైపు తరలుతుండడంతో జనసముద్రంలా తలపించింది. సభాప్రాంగణంలో సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కటౌట్లు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణంలో మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాల వివరాలతో కూడి న ఫ్లెక్సీలు పలువురిని ఆకట్టుకున్నాయి. స్థానిక నాయకుల ప్రసంగం అనంతరం 4గంటల 30నిమిషాలకు సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించారు. సుమారు 40నిమిషాలపాటు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతుండగా కేరింతలు, విజిల్లు, సంతోషం వ్యక్తం చేస్తూ ప్రసంగాన్ని విన్నారు.

సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతున్న ఎంపీ రాములు



# గులాబీమయంగా కల్వకుర్తి

- సీఎం కేసీఆర్‌ను చూడగానే కేరింతలతో స్వాగతం పలికిన జనం
- మిట్టపల్లి సురేందర్, సంధ్య ఆధ్వర్యంలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు
- రామక్క పాటతో మరింత ఉత్సాహం

కల్వకుర్తి, నవంబర్ 19: కల్వకుర్తిలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. సభా ప్రాంగణంతోపాటు కల్వకుర్తి పట్టణం గులాబీమయంగా మారింది. సభ విజయవంతం కావడంతో గులాబీశ్రేణుల్లో జోష్ నిండింది. ముఖ్యమంత్రి కేసీఆర్ సాయంత్రం 5 గంటల తర్వాత కల్వకుర్తి సభకు వచ్చారు. అప్పటి వరకు సభకు వచ్చిన ప్రజలు ఓపికగా కూర్చున్నారు. ముఖ్యమంత్రి వచ్చే వరకు సభకు హాజరైన వారిని మిట్టపల్లి సురేందర్ ఆధ్వర్యంలో కళాబృందం తమ పాటలతో ఉర్రుతలూగించారు. గులాబీ కండువాలు ఉపుతూ ఉత్సాహాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి హెలీకాప్టర్ రాగానే సభకు హాజరైన జనాలు పైకిలేచి కేరింతలు కొట్టారు. ముఖ్యమంత్రి సభకు హాజరు కావడంతో రెట్టించిన ఉత్సాహంతో గులాబీశ్రేణులు, ప్రజలు కేసీఆర్, కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేసీఆర్‌ను పత్యక్షంగా చూడడంతోపాటు ఆయన ప్రసంగాన్ని నేరుగా వింటున్న ఆనందరం సభికుల్లో స్పష్టంగా కనబడింది. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపు సభకు హాజరైన ప్రజలు నిశ్శబ్ధంగా కూర్చున్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. ధరణి కావాలా.. వద్దా అంటూ ముఖ్యమంత్రి అడగడంతో ప్రజలు పెద్ద ఎత్తున్న కావాలి.. కావాలి అంటూ నినాదాలు చేశారు. ధరణి కావాలంటే ఎవరికి ఓటు వేయాలని ముఖ్యమంత్రి అడగ్గా.. బీఆర్‌ఎస్ అంటూ పెద్ద ఎత్తున్న స్పందించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై పలు కోర్కెలు కోరారు. జైపాల్‌యాదవ్‌ను గెలిపిస్తే.. ఆయన కోరిన విధంగా కల్వకుర్తిలో ఇంజినీరింగ్ కళాశాల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా నియోజకవర్గంలో 1.50లక్షల ఎకరాలకు సాగునీరు, ఆమగనల్లులో ఆర్డీవో, ఎంవీఐ, ఏసీపీ కార్యాలయాలు ఏర్పాటు చేయడమే కాకుండా కొత్త మండలాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో సభికులు చప్పట్లు కొట్టి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తిరిగి హెలీకాప్టర్ వద్దకు వెళ్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున్న బారికేట్లను తొలగించి ముఖ్యమంత్రి కాన్వాయ్ వెంట హెలీపాడ్ వద్దకు పరుగుల తీశారు. హెలీకాప్టర్ పైకి లేవగానే ముఖ్యమంత్రికి చేతులు ఊపుతూ జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. సభకు పెద్దఎత్తున్న జనం హాజరుకావడం, సభ సక్సెస్ కావడంతో గులాబీశ్రేణుల్లో జోష్ నెలకొంది. సభ విజయవతం కావడంతో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తోపాటు బీఆర్‌ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. సభ సందర్భంగా కల్వకుర్తిలో ప్రధాన రోడ్లు, కూడళ్లలో ఫ్లెక్సీలతోపాటు జెండాలను ఏర్పాటు చేశారు. కల్వకుర్తి పట్టణం మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం ముఖ్యమంత్రి వచ్చేవరకు సందడిగా మారిపోయింది.

## జోష్ నింపిన కళాకారుల బృందం

కడ్తాల్, నవంబర్19: కల్వకుర్తి పట్టణంలో ఆదివారం సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభలో సాంస్కృతిక కార్యక్రమాలు జోష్‌నందించాయి. కళాకారులు మిట్టపల్లి సురేందర్, సంధ్య, చిత్తరంజన్‌దాస్ బృందంతోపాటు గులాబీల జెండలే ఫేమ్ లక్ష్మమ్మ, సుశీల బృందం పాడిన పాటలు సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలను, పార్టీ అభిమానులను ఉర్రూతలూగించాయి. రామక్క పాటకు సభలో జనాలు ఈలలు వేస్తూ గులాబీ కండువాలను ఊపుతూ డ్యాన్స్‌లు చేశారు. సభలో సాయిచంద్‌ను స్మరించుకుంటూ ఆలపించిన పాట విశేషంగా ఆకట్టుకున్నది. సభలో పలువురు మహిళలు బోనాలతో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



హెలికాప్టర్‌ను చూసికేరింతలు కొడుతున్న జనం



వాటర్ ట్యాంక్ ఎక్కి సీఎం ప్రసంగం వింటున్న యువకులు